విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే ఇంటికే: అఖిలపక్షం

విశాలాంధ్ర-వినుకొండ: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పౌర హక్కులకు భంగం కలిగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు ఇంటిదారి పట్టించే రోజులు వచ్చాయని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, టీడీపీ జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, జనసేన జిల్లా నాయకులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంత రెడ్డి అన్నారు. జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నియోజకవర్గ స్థాయి అఖిలపక్ష రాజకీయ పార్టీల నిరసన ర్యాలీ వినుకొండ పట్టణంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశ పౌరులపై అక్రమంగా ప్రయోగించిన పోలీసు యాక్ట్ 1861ని జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ వన్‌గా తెచ్చారని, బూజు పట్టిన చెత్త చట్టాన్ని ఈనాడు రాష్ట్ర ప్రజలపై ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తే ప్రజలు తిరగబడతారని ఆరోజు దగ్గర పడిందని వారు అన్నారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ర్యాలీగా బయలుదేరి శివయ్య స్తూపం సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పీవీ సురేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్ల మీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, వీరగంధం ప్రశాంత్, బత్తుల, నాగార్జున, గోవిందరాజులు, మక్కెనకొండలు, కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు, సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, బూదాల సాగర్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, ఆర్.వందనం, షేక్ మస్తాన్, జానీ ఫరూక్, సాంబయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌కు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి



విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని సీఆర్ నగర్‌కు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. స్థానిక సీఆర్ నగర్‌లో మంగళవారం శాఖా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాల్యాద్రి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పేద, మధ్యతరగతికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా సీఆర్ నగర్‌కు డోర్ నెంబర్లు, ఓట్లు, మరుగుదొడ్లు సాధించుకున్నామని గుర్తుచేశారు. ప్రధాన రహదారికి ఎంపీ గల్లా జయదేవ్ హయాంలో శంకుస్థాపన చేశారని, కానీ నేటికి పూర్తి చేయలేదన్నారు. దీనిపై గుంటూరు నగరపాలక సంస్థ పాలకవర్గం దృష్టి సారించాలని కోరారు. సీఆర్ నగర్‌లో మరిన్ని సౌకర్యాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, బోసు బాబు, మేరీ తదితరులు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన లాం శాస్త్రవేత్తలు



విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి సాగు చేస్తున్న రైతుల పొలాలను ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధన కార్యాలయం నుంచి లాం ఫామ్ శాస్త్రవేత్తలు డా.శైలజ, డా.ఎన్.వెంకటలక్ష్మీ బృందం మండలంలోని అమీనాబాదు క్లస్టర్ వేములూరిపాడులో మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇర్ల వెంకటేశ్వర్లు రైతు మరియు ఐ.సి.ఆర్.పి ప్రకృతి పద్ధతిలో పండించిన ప్రత్తి పంటను వారు పరిశీలించారు. మట్టి నమూనాలు తీసి పొలంలో పోషక విలువలు తదితర అంశాలపై పరిగణలోకి తీసకొనే నిమిత్తం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లాం ఫామ్ గుంటూరు, యంగ్ ప్రొఫెషనల్స్ చాందిని, రాజ్య లక్ష్మీ, ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జి అన్నామణి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తెనాలి : ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నిర్వహించాలని ప్రజలకు దీనిగురించి అవగాహన కల్పించాలని గుంటూరు జిల్లా మలేరియా అధికారి టి.ఎం.కె.సుబ్బరాయణం చెప్పారు. తెనాలి ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటి నిల్వలు లేకుండా చూచుట, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలందరూ సహకరించాలని అన్నారు. అసిస్టెంట్ మలేరియా అధికారి డి.రాజునాయక్, వి.పున్నారెడ్డి మాట్లాడుతూ దోమతెరలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. అవగాహన సదస్సులో ఫైలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనరసయ్య, పబ్లిక్ హెల్త్ నర్సు ఎన్.పద్మశ్రీ, సచివాలయ హెల్త్ సెక్రటరీలు, ల్యాబ్‌టెక్నిషియన్స్ పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు అభినందన



విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, చెంచుపేటలో యూనిక్ తైక్వాండో అకాడమి నుంచి కంభం వినయ్, జాటోత్ మునీనాయక్, కోచ్ నాగరాజు ఈనెల 6,7,8వ తేదీలలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారు విజయనగరంలోని విన్ తైక్వాండో అకాడమి నందు నేషనల్ కొరిగి రిఫరీ సెమినార్, బ్లాక్ బెల్ట్ పరీక్షలు నిర్వహించారు. నేషనల్ కొరిగి రిఫరీగా కంభం వినయ్ ఉత్తీర్ణత సాధించాడు. జాటోత్ మునీ నాయక్ 2వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించాడు. తైక్వాండో అకాడమి డైరెక్టర్ భట్టు నాగరాజు, క్రీడాకారులను డిఎస్‌పి స్రవంతి రాయ్ అభినందించారు.

జియావుద్దీన్‌ను కలిసిన జమీల్ అహ్మద్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు ఎస్‌ఎం జియావుద్దీన్‌ను మంగళవారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో నేషలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జాతీయ ఉపాధ్యక్షులు జమీల్ అహ్మద్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. మైనార్టీలకు అండగా ఎన్సీపీ ఉంటుందని చెప్పారు.

శ్రీచైతన్యలో ముందస్తు సంక్రాంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ముంగిట రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించి బొమ్మల కొలువు నిర్వహించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీచందులు చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మీపతి మాట్లాడుతూ పిల్లల్లో స్నేహ సహృద్భావం పెంపొందించడానికి ఈ వేడుకలు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య ఏజీఎం నూతలపాటి అంజయ్య, ప్రిన్సిపల్ లక్ష్మీపతి, ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీచంద్‌లు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ సమస్యలపై ముఖాముఖి

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రజల వద్దకు మన ప్రభుత్వంలో భాగంగా విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఈఈ భవనం వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగంలో వినియోగదారులకు తలెత్తిన సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ పద్మా జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి ఏర్పాటు చేశారని వెల్లడించారు. విద్యుత్ వినియోగంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకవవచ్చి, సమస్యలను పరిష్కరించరించుకోవచ్చని సూచించారు.

జగనన్న భూ హక్కు పథకంపై కలెక్టర్ పమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో జగనన్న శాశ్వత భుహక్కు, భూ రక్ష పథకం పనుల నిర్వహణ తీరుపై మంగళవారం ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆర్డీవోలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లతో కలెక్టర్ శివ శంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉదయం - సాయంత్రం రెండు సెషన్‌లుగా వర్క్ షాప్ నిర్వహించారు. ప్రధా నంగా భూమి హద్దులు కొలిచే విధానం, డ్రోన్ సర్వే విధానం, హద్దు రాళ్ల ఏర్పాటు, భూ రికార్డుల తయారీ, ఆన్ లైన్‌లో భూ హక్కుదారుల వివరాల నమోదు, సరి హద్దు సమస్యల పరిష్కారం, భూ హక్కు పత్రాల పంపిణీ వంటి పనులపై క్షేత్ర స్థాయిలో చేపడుతున్న పనులను జిల్లా అధికారులు తప్పనిసరిగా పరిశీలన చేయాలని, రీ విధానంపై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు ప్రభుత్వం ఆదేశించిన గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో భూ సర్వే పనులు, వెనుక బడిన సర్వే పనులకు సంబంధించి వివరాలను సేక రించి, త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. గ్రామం యూనిట్‌గా తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి మిగతా జిల్లాల కన్నా భిన్నంగా భూముల రీ సర్వే విజయవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది తప్పని సరిగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న శాశ్వత హక్కు భూ రక్ష కార్య క్రమంలో రీ సర్వే, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, 22 ఏ కేసుల పరిష్కారం, ఎస్.ఎల్.ఎ. నిర్వహణ, జి ఓ ఎ.ఎం.ఎస్. 197, చుక్కల భూముల సమస్య పరిష్కారం, సాదా బైనామా, మ్యుటేషన్ కార్యనిర్వహణ మరియు సరిచేసే పని విధాన నివేదిక, గత నెలలో భూ సంబంధిత అర్జీల తిరస్కరించటానికి గల కారణాలు తదితర అంశాలను వర్క్ షాప్‌లో అవగాహన కల్పించారు. ప్రతీ విభాగంపై పూర్తి స్థాయిలో లోతుగా అర్ధవంతమైన రీతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజే శారు. ముఖ్యంగా జగనన్న శాశ్వత భుహక్కు, భూ రక్ష పనుల్లో ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ వినాయకం, పులిచింతల ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ జి.వసంత బాబు, కలక్టరేట్ ఏ.ఓ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి, విద్యా ర్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని కాకుమాను మండల పరిషత్ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు సూచించారు. ఎస్టీయూ కాకుమాను మండల శాఖ ఆధ్వర్యంలో కాకుమాను ఎంపీపీ రామనేని శ్రీనివాసరావు, ఎంపీడీవో శరత్ బాబులను మంగళవారం కలసి నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, స్టిక్కర్ క్యాలెండర్, పాకెట్ క్యాలెండర్, జీవోల పుస్తకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం హక్కులు, బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూనే, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి మద్దిరాల వెంకటేశ్వర్లు, కాకుమాను మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జొన్నకూటి సుబ్బారావు, కాంద్ర సద్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల కూలీలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. శావల్యాపురం పంచాయతీ పరిధిలోని అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో జరుగుతున్న తాగునీటి చెరువు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు తమకు వేతనం సకాలంలో పడటం లేదని పిడి దృష్టికి తీసుకు రాగా, సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో 700 మంది కూలీలకు 30 మంది హాజరు కావడంతో ఎపిఓపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇంచార్జీ ఇసిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధాకర్ నెల రోజుల నుండి మండలాన్ని సందర్శించకపోవడంతో జిల్లా హెచ్‌ఆర్‌కి సమాచారం తెలిపి పది రోజుల వేతనం నిలుపుదల చేయాలని తెలిపారు. ఇంచార్జీలు తప్పని సరిగా మండలాలను రెండు రోజులు సందర్శించాలని లేని ఎడల వేతనం నిలుపుదల చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2022-23 ఆర్థిక సంవతరంలో 85 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉండగా 63 లక్షల పనిదినాలు పూర్తి అయ్యాయని, మరో 22 లక్షల పనిదినాలు మర్చి నెలాఖరులోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమృత్ సరోవర్ ద్వార 75 తాగునీటి చెరువులను అభివృద్ధి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకోగా 19 చెరువులు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఆగష్టు 15 లోపు పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పించి కూలీల సంఖ్య పెంచే విధంగా ఉపాధి సిబ్బంది క్షేత్రసిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని, అడిగిన వారందరికీ పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎంవీవీ రాజు, టిఏ సుబ్బారావు, ఉపాధి హామీ సిబ్బంది గుప్తా, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కృష్ణా నదిలోకి చేప పిల్లల విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి : మత్స్యకార శాఖ వారు నిర్వహించిన చేప పిల్లలను కృష్ణా నదిలో వదిలే కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి మంగళవారం హాజరయ్యారు. ప్రకాశం బ్యారేజ్ కృష్ణా నది వద్ద సుమారు ఎనిమిది లక్షలు చేప పిల్లలను కృష్ణ నదిలో విడుదల చేసే కార్యక్రమానికి గుంటూరు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే హాజరై చేప పిల్లలను కృష్ణా నదిలోకి విడుదల చేశారు. అనంతరం మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలను అందించారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక 'సంక్రాంతి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్రాంతి సంబరాలలో భాగంగా అహల్య ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ సౌజన్యంతో మంగళవారం స్థానిక కొత్తపేటలోని 'ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్'లో రంగోలి పోటీలు జరిగాయి. ఈ పోటీలకు సుమారు 100మంది మహిళలు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో భారతదేశ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతీక సంక్రాంతి పండుగ అన్నారు. డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా శంకర్‌లతో పాటు 6వ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత పాల్గొని రంగోలి పోటీల్లో విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ యాట్ల రవి, శివాలయం చైర్మన్ మొగలి సతీష్, 6వ మండల అధ్యక్షులు సురేష్ జైన్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఏజీఎం భానుప్రసాద్, ఏట కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ ముస్సీసా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆధునిక సమాజంలో ఎన్ని మార్పులు వచ్చిన భారతీయ ఆచార సాంప్రదా యాలను, పండుగలను మర్చిపోకూడదని, ముఖ్యం గా తెలుగువారి సంప్రదాయ పండుగగా గుర్తింపు పొందిన సంక్రాంతి పండుగను పల్లెల నుంచి పట్ట ణాల వరకు ప్రతిఒక్కరూ ఆడంబరంగా జరుపుకో వాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. మంగళవారం కార్యాలయం ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీమణి ఉమాదేవి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ సతీమణి భాగ్య మహాలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ మేనే జింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ సుజన ముఖ్యఅతిథిలుగా పాల్గొని మహిళా కానిస్టేబుల్స్, పోలీసుల కుటుంబ సభ్యులకు ముగ్గులపోటీలు నిర్వ హించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది సతీ మణులు సచివాలయం మహిళా పోలీసులు ఈ పోటిలలో పెద్దఎత్తున పాల్గొని రంగవల్లులు తీర్చిది ద్దారు. న్యాయ నిర్ణేతలు రంగవల్లులను ఈ పోటీలలో ఉత్తమంగా ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా దుర్గి కానిస్టేబుల్ సాంబశివరావు సతీమణి ఎల్.శివ దుర్గ, ద్వితీయ బహుమతి నెకరికల్లు కానిస్టేబుల్ సతీమణి సుజాత, తృతీయ బహుమతిగా కానిస్టేబుల్ విజయ్‌కుమార్ సతీమణి సౌజన్యలు ఎంపికయ్యారు. విజేతలకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీమణి ఉమాదేవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో పోలీస్ శాఖ తరపున సంక్రాంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్ర రాజు, డీఎస్పీ చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో బసవన్నల గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

యువగాయకుడు నీలాంబ్రంకు సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : శకపురుషుడు ఎన్.టి.ఆర్. శతజయంతి స్మారక పురస్కా అవార్డును నటుడు, గాయకుడు, దేవరపల్లి నీలాంబ్రంకు అందజేశారు. నాటకాల్లో నటిస్తూ, సినీపాటలు గానం చేస్తూ, వాయిద్యా సహకారునిగా వుంటూనే పేరు ప్రఖ్యాతులు పొందుతున్న నీలాంబ్రంను నేటి గాయనీ గాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని రంగస్థల కళాకారుడు డా॥సంబూరి మాధవరాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శిగా ప్రజా చైతన్య సాంస్కృతిక ప్రదర్శనలిస్తూన్నారని చెప్పారు. దివి హేమంత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్రేతరంగా నీలాంబ్రం ప్రదర్శనలివ్వడం రోజా ఆర్కెస్టా ఆర్గనైజర్‌గా సేవలందించటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా నీలాంబ్రంని ఘనంగా సన్మానించారు. అరసం తెనాలి అధ్యక్షులు బెన్‌హర్, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, ఆర్ అండ్ బి రాజు, పెద్దిరాజు, కోటి శాలువాలతో సన్మానించారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 11నుంచి 16 వరకు గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, ఎంఎల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎంఎల్ఏ మద్దాలి గిరిధర్, కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం వారు ఎన్.టి.ఆర్. స్టేడియంలో సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు, కోచ్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ వలన రెండేళ్ళ సంక్రాంతి సంబరాలు నిర్వహించ లేదని, ఈ ఏడాది అంబరాన్నంటేలా నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 11 నుండి 16 వరకు బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మున్సి పల్ స్టేడియంలో సంబరాలు జరుగుతాయన్నారు. ప్రతి రోజు ఉదయం ఆటల పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ బృంద స్కిట్‌లు, ప్రముఖ గాయకుల గానామృతం ప్రజలను అలరిస్తాయన్నారు. సంబరాల్లో భాగంగా 11, 12 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. 13 నుండి భోగి పళ్ళు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గుల పోటీలు, కూచిపూడి నాట్య పోటీలు జరుగుతాయన్నారు. 16 సాయంత్రం పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా శాప్ నుండి కోచ్‌ల తీసుకుంటామని, సంబరాల నిర్వహణకు అధికా రులతో ప్రత్యేకంగా కమిటీలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, కార్పొరేటర్ గోపి శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ. భాస్కర్, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ, ఎంహెచ్ఓ భాను ప్రకాష్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అనగాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేస్తున్న నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా రేపల్లె పార్టీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన భారీ కేకును శాసనసభ్యులు అనగాని చేత కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేగేసిన మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ట కోసం అనునిత్యం కృషి చేసే శాసనసభ్యులుగా అనగాని చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఇటువంటి జన్మదినాలు వందల కొద్ది జరుపుకోవాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, పరిస వెంకట్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ, ముఠా, కళాసీల రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర-గుంటూరు : తిరుపతిలో ఈ నెల 29, 30 తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ హమాలీ, ముఠా, జట్టు, కళాసీల వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. గుంటూరు రేగుల రాఘవయ్యభవన్‌లో గుంటూరు నగర ముఠా ఆధ్వర్యంలో మంగళవారం వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం, నిర్మాణ రంగం తరువాత అతిపెద్ద రంగం హమాలీ రంగమని, ఈ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. యజమానులతో రెండేళ్ళకో మూడేళ్ళకో కూలీరేట్లు పెంపు అగ్రిమెంట్ చేసుకోవడం, యాజమాన్యాల దయతో బ్రతకడమే వీరికి ఉన్న సాంప్రదాయ హక్కు అని అన్నారు. వీరికి ప్రభుత్వాలు ఎలాంటి హక్కులు కల్పించకపోవడం విచారకరమన్నారు. 29న జరిగే బహిరంగ సభ విజయవంతానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హమాలీలు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సుమేధలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో మంగళవారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. భోగి మంటలతో ప్రారంభమైన సంబరాలు విద్యార్థులు అందమైన రంగవల్లులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, సంక్రాంతి లక్ష్మి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అతిథులుగా సప్తర్షి ఆశ్రమ నిర్వాహకులు హైకోర్టు అడ్వకేట్ కె.విజయ విశ్వనాధ విచ్చేసి భోగిమంటలను కర్పూర హారతితో వెలిగించి, పిల్లలందరికి భోగిపళ్ళు పోసి ఆరంభించారు. విద్యార్థులు గురువులను గౌరవించి వారి నుండి మన ఆచార-వ్యవహారాలు, నడవడిక నేర్చుకోవాలని వివరించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK MAHAMMAD NOOR BASHA** (Old Name) S/o. (Late) Shaik Jani, R/o. D.No.1-34-205 Near: Politechnic College, Thufan Nagar, Guntur - 522007, Guntur District, A.P., have changed my name to **SHAIK MOHAMMAD RAFI**. Hereafter my name is known as **SHAIK MOHAMMAD RAFI**.

CHANGE OF NAME

I, **SHAIK JAHEDA BEGUM** (Old Name) W/o. SHAIK MOHAMMAD RAFI, R/o. D.No.1-34-205, Near: Politechnic College, Thufan Nagar, Guntur - 522007, Guntur District, A.P., have changed my name to **SHAIK JAHEDA**. Hereafter my name is known as **SHAIK JAHEDA**.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, పాత గుంటూరు, సోమవారి స్ట్రీట్,పాత డోర్ నెం: 16-8-383,కొత్త డోర్ నెం: 62-08-308, **లేటు పాలెం వెంకటేశ్వర్లు** గారి కుమారుడు **చక్రవర్తి** గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా,

నా క్లయింటు తండ్రి గారు ఆయన జీవించియున్న సమయంలో **ది: 12-08-1987** న **విక్రయ దస్తావేజు నెం: 6454/ 1987**రుగా యస్.ఆర్.ఒ. గుంటూరు ద్వారా కొనుగోలు చేసిన గుంటూరు డి., & సబ్.డి., జి.యం.సి ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి పాత గుంటూరు గ్రామ డి. నెం: **680/ C & 680/D** లో ప్లాట్ నెం:19 లో చ.గ.235 ఖాళీ నివేశన స్థలమునకు చెందిన నా క్లయింటు తండ్రి గారి పేరుతో గల ఆస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజు వగైరాలు **ది: 23-12-2022** న పాత గుంటూరు ఆంజనేయ స్వామి గుడి నుండి సోమవారి స్ట్రీట్ కి ఇల్లు మారు సమయంలో పోయినవి. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు దస్తా వేజులు ఎవరికైన దొరికిన యడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహు మతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తా వేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకోను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

P.Ramanjaneyulu, Advocate,
Brodipet, Old Guntur, Guntur
Cell: 94408 35039

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పీ 25/21 ఇన్ ఓ.యస్.114/18

బిట్వీన్ :

వద్దమాను కృష్ణామచార్యులు - డిహెచ్‌ఆర్

మరియు

షేక్ సైదా - జెడీఆర్

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు **ది.25-01-23వ తేది ఉదయం 10.30 గం॥ల** లగాయతు బహిరంగ వేలము వేయు దురు. కావున పాటదారులు వేలము షరతులు కోర్టులో తెలుసుకొని పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు :- గుంటూరు జిల్లా, నర్సరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రి॥ యిలాకా, రెంటచింతల మండలము, తుమ్మకోట రెవిన్యూ గ్రామములోని సర్వే నెంబరు : 718/1లోని ఏసీ 1-00సెంట్స్‌కు హద్దులు.

తూర్పు : షేక్‌సైదా పొలము, **దక్షిణం :** వీరేపల్లి నరసింహ మరియు ఆంజనేయులు భూమి

ఉత్తరం : గుండా నర్సయ్య భూమి

పడమర : తోట అంజయ్య పొలము

నోట్ : ఇ.సీ దాఖలా అన్యాక్రాంతములు లేవు.

డిహెచ్‌ఆర్ విలువ రూ. 4,00,000/-

అమీనా విలువ రూ. 5,00,000/-

వేలము వాయిదా : 25-1-23

పర్‌థర్ హియరింగ్ : 1-02-23

ఆచంట శ్రీనివాసరావు
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది
గురజాల మండలం
సెల్ : 9849031191

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి సం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 **కార్పొరేట్ ఆఫీస్ :** 12/ఎ 01, 13వ అంతస్తు, పరినీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం	స్వాధీనత తేదీ
1.	ఎల్‌పిఎన్ నం.11201115150 మెరికనపల్లి అప్పారావు మెరికనపల్లి సత్యావతి	21-09-2022	13-సెప్టెంబరు-2022 నాటికి రూ.15,20,463.00/-	09-01-2023
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/ స్థిర ఆస్తి(లు) యొక్క వివరాలు: ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, పత్తిపాడు సబ్ డివిజన్, పత్తిపాడు గ్రామ పంచాయితీ, వార్డ్ నెం.11, డోర్ నెం.11-60, డి.నెం.725/1 గా ఉన్న ఆస్తి మొత్తంగా. గిఫ్ట్‌డీడ్ నెం: 3853/2016 ప్రకారం ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: - డి.రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం:-మెరికెనపల్లి అప్పారావు ఆస్తి, పశ్చిమం: - పంచాయతీ బజార్, ఉత్తరం:- ఎం శ్రీనివాసరావు ఆస్తి, భూమి విస్తీర్ణం: 18.2 చదరపు గజాలు. గిఫ్ట్ డీడ్ నం: 652/2004 ప్రకారం ఆస్తి హద్దులు: తూర్పు:- డి రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం: -ఎం పెద్ద అప్పయ్య ఆస్తి, పశ్చిమం:- బజార్, ఉత్తరం:- ఎం.కోటి రత్నం ఆస్తి, భూమి విస్తీర్ణం: 56.6 చదరపు గజాలు, మొత్తం విస్తీర్ణం: 74.80 చదరపు గజాలు.			
2.	ఎల్‌పిఎన్ నం.11201118530 మెరికనపల్లి అప్పారావు మెరికనపల్లి సత్యావతి	23-09-2022	23-సెప్టెంబరు-2022 నాటికి రూ.9,63,700.00/-	09-01-2023
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, పత్తిపాడు సబ్ డివిజన్, పత్తిపాడు గ్రామ పంచాయితీ, వార్డ్ నెం.11, డోర్ నెం.11-60, డి.నెం.725/1 గా ఉన్న ఆస్తి మొత్తంగా. గిఫ్ట్‌డీడ్ నెం: 3853/2016 ప్రకారం ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: - డి.రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం:-మెరికెనపల్లి అప్పారావు ఆస్తి, పశ్చిమం: - పంచాయతీ బజార్, ఉత్తరం:- ఎం శ్రీనివాసరావు ఆస్తి, భూమి విస్తీర్ణం: 18.2 చదరపు గజాలు. గిఫ్ట్ డీడ్ నం: 652/2004 ప్రకారం ఆస్తి హద్దులు: తూర్పు:- డి రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం: -ఎం పెద్ద అప్పయ్య ఆస్తి, పశ్చిమం:- బజార్, ఉత్తరం:- ఎం.కోటి రత్నం ఆస్తి, భూమి విస్తీర్ణం: 56.6 చదరపు గజాలు, మొత్తం విస్తీర్ణం: 74.80 చదరపు గజాలు.			
3.	ఎల్‌పిఎన్ నం.11204121962, జేష్ఠ ఆంజనేయులు ప్రసాద్, అను జేష్ఠ	23-09-2022	23-సెప్టెంబరు-2022 నాటికి రూ.14,31,329.00/-	09-01-2023
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్- 522601, గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, పెట్లూరి వారి పాలెం గ్రామం& పంచాయతీ పట్టా నం.1162, కొత్త సర్వే డి.నం. 162-1బి, డోర్ నెం. 2-200/ఏ నందు గల ఆస్తి మొత్తంగా. విభజన దస్తావేజు నం: 18055/2020 ప్రకారం ఆస్తి సరిహద్దులు: అంశం-1: తూర్పు: - చెరువు కట్ట, దక్షిణం:- కోటప్పకొండ రోడ్, పశ్చిమం:- పంచాయతీ బజార్, ఉత్తరం:- అంశం-2, భూమి విస్తీర్ణం: 197-91 చదరపు గజాలు, అంశం-2: తూర్పు: - చెరువు కట్ట, దక్షిణం: - అంశం-1, పశ్చిమం: - పంచాయతీ బజార్, ఉత్తరం: - రాలకోటి పాపుల్స్ ఆస్తి, భూమి విస్తీర్ణం: 121 చదరపు గజాలు, మొత్తం విస్తీర్ణం: 318.91 చదరపు గజాలు			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని బందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 11-01-2023 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం రాత్రి "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని పట్టణ టీడీపీ అధ్వర్యంలో వినుకొండ పట్టణంలోని 13 వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత మూడున్నరేళ్లుగా జగన్ పాలనలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాల ద్వారా తెలియజేశారు. మాతో కలిసి పోరాడేందుకు "9261292612" నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి ఈ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు దేశవ్యాప్తంగా తీసుకెళ్లనున్నామని ప్రజలకు తెలియజేశారు. పట్టణ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: ఈపూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థు లకు యుటిఎఫ్ ముద్రించిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్లెట్స్ వినుకొండ విశ్వ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి వారికి ఎంతో మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షలు దగ్గరపడ్డాయని ఏకాగ్రతతో విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పప్పుల జ్యోతి, ఉపాధ్యాయులు కే అరుణ, బి.విజయ కుమారి, పి.సుధారాణి, బి.ఉదయలక్ష్మి, ఈపూరు ప్రముఖ సమాజ సేవకులు ఆది చంద్రశేఖర శాస్త్రి, ప్రముఖ ఫిజిక్స్ ఉపాధ్యాయులు డాక్టర్ కే రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

14 నుంచి జిల్లాస్థాయి షటిల్ పోటీలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లాస్థాయి షటిల్ టోర్న మెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు లింగా అనిల్ కుమార్, ముండ్లమూరి అవినాష్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కృష్ణుని దేవాలయం వద్ద గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు నుంచి ప్రారంభం అవుతాయన్నారు. గెలుపొందిన విజేత లకు మొదటి బహుమతిగా రూ.15,116 శావల్యాపురం మండల అధ్యక్షులు ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, రెండవ బహుమతి రూ.12,116 శావల్యాపురం సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, మూడో బహుమతి రూ.10116 బోయపాటి గాంధీ, గట్టుపల్లి చిన్న వీరాస్వామిలు అందించనున్నట్లు తెలిపారు. ఎంట్రి ఫీజు రూ.300 అని తెలిపారు. వివరాలకు 9703018222, 9550223379 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

అధిక విద్యుత్‌తో కాలిపోయిన గృహోపకరణాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల కేంద్రమైన శావల్యాపురం గ్రామంలో సోమవారం రాత్రి అధిక విద్యుత్ సరఫరా కావడంతో పోస్టాఫీసు సమీపంలోని పలు నివాస గృహాల నందు వస్తువులు కాలిపోయాని బాధితులు వాపోయారు. సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ సమస్య ఉండటం వలన ఈ విధంగా జరిగిందని, దీని వలన స్థానిక శ్రీరామా పబ్లిక్ స్కూల్ నందు బల్బులు కాలిపోగా, దావులూరి కృష్ణ ఇంట్లో ఫ్రిజ్, బాలెబోయిన ప్రసన్నాంజనేయులు ఇంటిలో ఫ్రిజ్, టీవి, పాలడుగు వెంకటేశ్వర్లు నివాసంలో విద్యుత్ వైర్లు అన్ని కాలిపోయాని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికేనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేసి ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చెపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చిరస్మరణీయులు.. బొల్లిముంత అక్కయ్య

విశాలాంధ్ర-వేమూరు : సమాజాభివృద్ధికి, విద్యావ్యాప్తికి జీవితాంతం సేవలందించిన సంస్కృత ఆంధ్ర పండితులు, సంగీత విద్వాన్, ఆయుర్వేద వైద్యులు, బొల్లిముంత అక్కయ్య ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని వక్తలు నివాళులర్పించారు. బాపట్ల జిల్లా, వేమూరు మండలం, చదలవాడ గ్రామంలో మంగళవారం జరిగిన వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అక్కయ్య ఆ ప్రాంతంలో పాఠశాలలు లేని కాలంలో చదల వాడ, కాకర్లమూడి, చెముడుబాడులలో ఎయిడెడ్ పాఠశాలలు నెల కొల్పి తన కుమారుడు బొల్లిముంత శివరామకృష్ణతో సహా విద్యా వ్యాప్తికి కృషి చేశారని మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చందు వెంకటేశ్వరరావు చెప్పారు. పేదప్రజలకు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యం చేసిన ఉత్తములన్నారు. స్వాతంత్రోద్యమంలో గాంధీ బాటలో ఆ గ్రామాల్లో ప్రచారం గావించిన వ్యక్తి అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సి.హెచ్.అమరేశ్వరావు, బొల్లిముంత రాధాకృష్ణ మూర్తి, సర్పంచ్ దాసరి రమేష్, గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు సర్టిఫికెట్ల అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ రకాల ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్న స్కిల్ హబ్ నందు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు, ఉద్యోగం సాధించిన యువతకు నియామక పత్రాలను శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం అందజేశారు. వినుకొండ పట్టణంలోని ఎస్.జి.కె. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ నందు శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆశయంతో రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పునన ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ హబ్ ఏర్పాటు చేయనుందని, ఈ హబ్‌లో వివిధ రంగాల నైపుణ్యాభివృద్ధి శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్‌తోపాటుగా ఉపాధి మార్గాలను చూపించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

'రాజీ మార్గమే రాజమార్గం'

విశాలాంధ్ర-సత్తెనపల్లి: లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో న్యాయవాదుల తోడ్పాటు అవసరమని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయసేవాధికారకమిటీ చైర్మన్ డి.నాగవెంకటలక్ష్మి పేర్కొన్నారు. కోర్ట్ హాల్లో మంగళవారం జరిగిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ బుధవారం జరగబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి దానిలో ఎక్కువగా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు తోడ్పాటు అందించాలన్నారు. బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయ విజ్ఞాన సదస్సులకు పాల్గొని వాటి యొక్క లక్ష్యాలను నెరవేర్చే దిశలో వీరి సమిష్టి కృషి అభినందనీయమాన్నారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు బగ్గి నరసింహారావు, షేక్ బాలి సైదా న్యాయవాదులు పి.సి.హెచ్ వెంకట కోటయ్య, బి.ఎల్ చిన్నయ్య, చలువాది చిన సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, బి.ఎల్ లక్ష్మీ కోటేశ్వరరావు, యం.ఏడుకొండలు, గంగూరి అజయ్ కుమార్, ఉడుముల విద్యా సాగర రెడ్డి, ఆకుల నాగార్జున, గంటా వెంకట శివ, పెండ్యాల భరత్, మరికొందరు న్యాయవాదులతో పాటు యువ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు విధులు నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సచివాలయ సిబ్బంది లక్ష్యం మేరకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఫిరంగిపురం మండలం అమీనాబాద్ -1 గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందితో సమావేశమయ్యారు. పలు రికార్డులు, ఆన్లైన్ హాజరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా (ఎఫ్ఆర్ఎస్) ముఖ హాజరు యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ పరిధిలో ఉన్న మొత్తం భూమి ఎన్ని ఎకరాలు, అందులో ప్రభుత్వ భూమి వాటి సర్వే నెంబర్లు, అసైన్డ్ భూమి, ఖాళీ స్థలాలు వంటి పూర్తి వివరాలు కలిగి ఉండాలన్నారు. శ్మశాన వాటికలు ఉన్నాయా? లేవా? లేకుంటే ఎంత మేరకు భూమి అవసరం వంటి వివరాలు అందుబాటులో ఉండాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తూ పట్టాలు ఇచ్చిన 69 గృహాలకు గాను బేస్మెంట్ లెవల్ వరకు నిర్మించిన 24 గృహాలకు ఫిల్లింగ్ కొరకు సమీపం నుండి మట్టిని సరఫరా చేయాలన్నారు. ఈ మాసాంతానికి రూఫ్ లెవెల్ వరకు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇంకనూ ప్రారంభించని మూడు గృహాలకు సంబంధించి లబ్దిదారులతో మాట్లాడి వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో 90 రోజుల్లో ఇంటి స్థలం కొరకు దరఖాస్తు పెట్టుకున్న వారికి అర్హత మేరకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించేలా చూడాలన్నారు. అనంతరం వేములూరిపాడు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను కలెక్టర్ పరిశీలించి టాయిలెట్స్, తాగునీటి ప్లాంట్ మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, యంపీడీఓ అనురాధ, పంచాయితీ సెక్రటరీ కిషోర్ బాబు, మండల విద్యాధికారి సాల్మన్ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన శూన్యం... ఎవరికివారు అధికారులే

విశాలాంధ్ర-గురజాల: రెవెన్యూ డివిజనల్ కేంద్రం, అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్, సబ్ డివిజనల్ పోలీస్ కేంద్రంగా నెలకొన్న గురజాల ఇటీవల నగర పంచాయతీగా మారింది. ఇక్కడ ప్రభుత్వ అధికారులు అధికంగా ఉంటారు. రెవిన్యూ డివిజనల్ కేంద్రంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు, పైగా రెవెన్యూ డివిజనల్ పరిధిలో గురజాల మాచర్ల నియోజకవర్గం ఉండటం నిత్యం వివిధ పనుల నిమిత్తం ప్రజలు గురజాలకు వస్తుంటారు. అయితే ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం అధికారుల సమయపాలన శూన్యమని చెప్పవచ్చు. అధికారులు అధిక శాతం కారులలో విధులకు హాజరవుతుంటారు, అయినా ఆలస్యంగా విధులకు హాజరు కావడం విశేషం. కార్యాలయాల ఉద్యోగులు ఆర్టీసీ బస్సుల ద్వారా రైల్లో ద్వారా విధులకు వస్తుంటారు. అలానే విద్యాశాఖకు ఇన్చార్జి పాలన సాగుతుంది, ఉపాధ్యాయులు ఏదో ఒక సాకుతో ఎమ్మార్వో కార్యాలయం వద్ద కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. పనివేళల్లో ప్రభుత్వ ఉద్యోగులు సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారనేది వినికిడి. ఎంపీడీవో కార్యాలయ పనితీరు అర్థం కాకుండా మారిందని విమర్శలు. నిత్యం కార్యాలయం ఖాళీగా దర్శన మిస్తుండడం ఇందుకు నిదర్శనం. ఇక్కడ అధిక ఆదాయం సమకూరే కార్యా లయంలో సైతం ఉద్యోగుల సంఖ్య తక్కువ ఉండ డంతో పాటు విధులకు హాజరయ్యే వారు కూడా ఆలస్యంగా రావడంతో పనులు ఆలస్యంగా మొదలయ్యి రాత్రి వేళల్లో కూడా కొనసాగుతున్నాయి అనే విమర్శలు ఉన్నాయి. ఈ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న కార్యాలయాల గుమస్తాలు కూడా ఇక్కడ పనిచేస్తుంటారు. వీరితో పాటు కారు డ్రైవర్ సైతం కార్యాలయంలో విధులు నిర్వహించడం పరిపాటిగా మారిందని చెప్పవచ్చు. సదరు అధికారి పనితీరును నిరసిస్తూ అనుబంధ కార్యాలయాల ఉద్యోగులు శనివారం సమావేశం నిర్వహించినట్లు సమాచారం. గురజాలలో ఉద్యోగులపై పర్యవేక్షణలోకం ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఇష్టారాజ్యంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు వివిధ శాఖలపై దృష్టి సారించి పరిపాలనను చక్కదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

మ్యానిఫెస్టో హామీలు అమలు చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, నెల నెలా జీతం డీఏలు పెండింగ్ లేకుండా చెల్లిస్తామని, పీఆర్సీ సకాలంలో ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చా లని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఉపాధ్యాయులు గత సంవత్స న్నర కాలంగా ఎదురు చూస్తున్నా సరండర్ లీవ్ అమౌంట్ పెండింగ్‌లోనే ఉంచారని తెలిపారు. ఆ అమౌంట్‌కు కూడా గత సంవత్సరం ఇన్కంటాక్స్ కూడా చెల్లించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సరండర్ లీవ్ అమౌంట్ వ్యక్తి గత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు డీఏలు పెండింగ్ లేకుండా చెల్లిస్తామని ఎన్నికల్లో మ్యానిఫెస్ట్ వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆరోపించారు. పీఆర్సీ బకాయిలను కూడా నేటికీ జమ చేయలేదన్నారు. మెడికల్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యాన్ని నివారించాలనీ వీలయినంత త్వరగా జమ చేయాలని కోరారు. ప్రభుత్వం జీతాలు జ్యాప్యం చేసి ఒకటవ తేదీకి చెల్లించక పోవడం వల్ల బ్యాంకులలో సిబిల్ స్కోర్ తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సామావేశంలో ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ కే కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు పఠాన్ అజ్మీర్ అలీ ఖాన్, నాయకులు చావలి మల్లేశ్వరరావు, షేక్ జమీర్ బాషా, పి.సాగర్ బాబు. ఐ.అంకమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మార్చి నెలాఖరు వరకు వేచి చూడకుండా మిగిలిన రెవిన్యూ వసూళ్ళపై పూర్తి స్థాయి దృష్టి సారించి జనవరి నెలాఖరులోపు వసూలు చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి రెవిన్యూ ఆదేశించారు. మంగళవారం ఉదయం వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో రెవిన్యూ వసూళ్ళ వేగవంతం షాప్ లీజులు ఆక్షన్లు, రెన్యూవల్స్ తదితర అంశాలపై ఆర్వోలు, ఆర్ఐలు పరిపాలన, ప్రణాళిక మరియు రెవిన్యూ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ రెవిన్యూ 144 కోట్లకు గాను 75 కోట్లు వసూళ్లు చేసిందని, మిగిలిన బకాయిల్లో ప్రతి సచివాలయం, రెవిన్యూ వార్డు వసూళ్ళలో 65 శాతాన్ని లక్ష్యంగా నిర్దేశించామని, జనవరి నెలాఖరులోపు ప్రతి ఒక్క రెవిన్యూ వార్డు లక్ష్యం ప్రకారం వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. 2 లక్షలలోపు బకాయిలున్న పన్ను వసూళ్లు సంబంధిత వార్డు కార్యదర్శులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమీషనర్ బి. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మశీలో 'దీక్షారంబ్-స్టూడెంట్ ఇండక్షన్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాలలో నూతనంగా బీ.ఫార్మశీ, ఫార్మా.డి విద్యార్థులకు యూజీసీ వారి సలహా మేరకు ఆరు రోజులు పాటు దీక్షారంబ్-స్టూడెంట్ ఇండక్షన్' కార్యక్రమాన్నినిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వీ నాగభూషణం తెలిపారు. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఓరియంటేషన్ గురించి వివిధ డిపార్ట్‌మెంట్‌ల విభాగాధిపతులకు వివరించారు. అలాగే బీఈఎంఎల్ లిమిటెడ్ డైరెక్టర్ మకుటం శివ, గుంటూరు జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ మనోజ్‌లు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ గురించి విశదీకరించారు. అదేవిధంగా ఏఎన్‌యూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రవిశేఖర్ ఎన్ఎస్ఎస్ సేవల గురించి మాట్లాడారు. ముగింపు వేడుకల్లో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు విద్యార్థులకు దీక్షారంబ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్‌ను అందజేశారు. డాక్టర్ ఎస్.ఉదయవాణి మెంటర్, మెంటీ గ్రూప్స్ గురించి.. డాక్టర్ ఎం.రామయ్య పూర్వ విద్యార్థుల ప్రతిభ గురించి..డాక్టర్ కె.విజయభాస్కర్ నైపుణ్యాల గురించి..డాక్టర్ కె.రాజ్‌కుమార్ మానవతా విలువలు గురించి... డాక్టర్ ఎ.సీతాదేవి ఫార్మశీ ఉద్యోగ అవకాశలు గురించి... కె.రామలింగేశ్వరరావు ప్లేస్‌మెంట్స్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్‌ల గురించి సెమినార్‌లలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతరామయ్య, దీక్షారంబ్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై దృష్టి పెట్టాలి: రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన ఓటర్ల జాబితాలోని ఓట్లు తొలగింపుపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని, నియోజకవర్గంలో దాదాపు 9వేలు పైచిలుకు ఓట్లు తొలిగించారు అని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపు ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మళ్ళీ గెలవాలని ప్రయత్నం చేస్తున్నారు అని, ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కోరారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం లో కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో క్లస్టర్, డివిజన్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అసమర్ధ పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని, జగన్ రెడ్డి రాక్షస పాలన గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. కనకాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ క్షణానైనా మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది అని, దానికి అనుగుణంగా కార్యకర్తలను సన్నధం చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్, ముత్తినేని రాజేష్, మద్దిరాల మ్యాని, లాల్ వజీర్, మానుకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఆనందబాబు

విశాలాంధ్ర-భట్టిప్రోలు : వైసిపి ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన పని లేదని తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు నిచ్చారు. మండలంలోని వెల్లటూరు గ్రామ పంచాయతీలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటిటికి వెళ్ళి ప్రజలు పడుతున్న అవస్థలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను స్వర్గీయ ఎన్‌టి రామారావు దిక్సూచిగా ఖ్యాతి గడించారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్రాన్ని కొత్త పుంతలు తొక్కించిన దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్రంలో ఆకాశాన్నంటుతున్న నిత్యవసర ధరలతో పేద వర్గాలు అల్లాడిపోతున్నాయని, నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారని ఆనందబాబు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పవన్ కలయిక వైసిపికి కంటి మీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మ్రోగించడం ఖాయమని ఆనందబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ ముమ్మనేని వెంకట సుబ్బయ్య, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేములపల్లి జగన్నాదరావు, వాకా వెంకటనారాయణ, పోతార్లంక రాజేష్, రామస్వామి, సాంబశివరావు, కేతావత్ రాజేష్, వేములపల్లి వీరాంజనేయులు, వేములపల్లి కమలాకర్, గోగినేని శేఖరం తదితరులు పాల్గొన్నారు.

టీఎంఎఫ్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు టాయిలెట్స్ నిర్వహణ నిమిత్తం టీఎంఎఫ్ మెటీరియల్‌ను మంగళవారం కాకుమాను ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి కేవీఫ్ కెనడి ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాయిలెట్స్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, వాటర్ తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు, కాంద్రు సద్గుణరావు, మద్దిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ సేవా నిలయం'లో నిత్యావసరాల పంపిణీ



విశాలాంధ్ర-పొన్నూరు : రోటరీ క్లబ్ పొన్నూరు వారు రోటరీ గవర్నర్ విజిట్ సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని కసుక్రు గ్రామంలోని అమ్మ సేవా నిలయంలో అనాథలకు రోటరీ గవర్నర్ టి.రాజశేఖర్ చేతుల మీదుగా రూ.10వేలు విలువ కలిగిన నిత్య అవసరాలను అందజేశారు. ఆశ్రమాన్ని నడుపుతున్న ఆంటోనీ స్వామిని ఆయన అభినందించారు. ఆయన చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. రాజశేఖర్ మాట్లాడుతూ రోటరీ విద్య, వైద్యంపై అనేక రకాలుగా సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు బి. రామారావు, శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు పి. రవీంద్రనాథ్, బీవీ చౌదరి, ఎన్.మేఘనాథ్, బాలకృష్ణ, ఎస్.రమేష్, వెలగా వెంకటేశ్వరరావు, తోట భాను, గోగినేని రాధాకృష్ణ, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో పల్లెవించిన సంక్రాంతి

విశాలాంధ్ర-గుంటూరు : సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగు రంగుల రంగవల్లులు, హరిదాసు సంకీ ర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిప డేలా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవ రాయలు విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. విద్యార్థులు గోమాతను పూజించారు. పొంగళ్లు పొంగించారు. రథం ముగ్గులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

93వ రోజు గడపగడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 93వ రోజుకు చేరుకొని ప్రజా క్షేత్రంలో వైసీపీ నాయకుల పనితీరును ప్రభుత్వం సంక్షేమ ఫలాల వివరాలను వెల్లడించడానికి దోహదపడుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలియజేశారు. మంగళవారం మండలంలోని ఆ సోదివారి పాలెం గ్రామంలో 93వ రోజు గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల వివరాలను వెల్లడిస్తూ ప్రత్యేక బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ఎన్నో కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్క కుటుంబంలో వెలుగులు నింపాలని జిజ్ఞాసతో ఈ కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోకి వీర రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్య కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి

విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ శివారు అద్దేపల్లి గ్రామానికి చెందిన శ్రావ్య మృత దేహాన్ని మంగళవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతికి కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట వేమూరు సిఐ వెంకటేశ్వర్లు, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు ఎస్ఐలు వై. సురేష్, శామ్యూల్ రాజీవ్ కుమార్, చౌడయ్యలు ఉన్నారు.

వృద్ధురాలికి కలెక్టర్ ఆపన్నహస్తం

విశాలాంధ్ర - బాపట్ల : స్టూవర్టుపురం గ్రామానికి చెందిన వృద్ధురాలికి కలెక్టర్ విజయకృష్ణన్ ఆపన్నహస్తం అందించారు. ఇటీవల గ్రామంలో పర్యటించిన సమయంలో రహదారి వెంట ఇల్లు కూడా సరిగా లేక ఇబ్బంది పడుతున్న వృద్ధురాలిని కలెక్టర్ పరిశీలించారు. 66 ఏళ్ల వృద్ధురాలు బల్లాని నాగమల్లేశ్వరి వయస్సు రీత్యా వచ్చిన అంధత్వంతో ఇబ్బంది పడుతుండటాన్ని ఆమె గుర్తించారు. భర్త వెంకట సుబ్బయ్య మృతి చెందడంతో అప్పటినుంచి ఆమె ఒంటరిగానే ప్రభుత్వం పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే ఆమెకు రెండు కళ్ళు శస్త్ర చికిత్స నిమిత్తం గుంటూరులోని శంకర నేత్రాలయం వారితో మాట్లాడారు. వృద్ధురాలికి ఉచితంగా వైద్యం చేయించి కలెక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో వృద్ధురాలు మంగళవారం కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె దీనస్థితిని గమనించిన కలెక్టర్ మరో సహాయం చేశారు. శిథిలమైన పూరి గుడిసెను తొలగించి మంచి నివాసాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిస్తూ పక్కా గృహాన్ని మంజూరు చేశారు. గృహ నిర్మాణం కోసం మరో రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ అందించారు. తదుపరి నాగమల్లేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మను పిలిపించి సూచనలు చేశారు.

నకిలీ విత్తనాలతో గిరిజన రైతులు విలవిల

విశాలాంధ్ర-కారంపూడి: రైతులను మోసం చేయడంలో వ్యాపార వర్గాలు ఎప్పుడు ముందుంటాయి. రైతులు ఎక్కువ శాతం నిరక్ష్యరాసులు ఉండటం వ్యాపార వర్గాలకు కలిసి వచ్చే అంశం. రైతులకు నష్టం కలిగితే ఆదుకొని, భరోసా యిచ్చే సంబంధిత శాఖా అధికారులు కూడా రైతులను పట్టించుకోకపోతే ఆ రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. కారంపూడి తండాకు చెందిన ముగ్గురు రైతులను విశ్వనాథ సీడ్స్ దుకాణంలో హంసతేజ అనే వెరైటి తేజరకం దిగుబడి బాగా వస్తుందని నమ్మించి మిర్చి విత్తనాలను గిరిజన రైతులకు అంటగట్టారు. విత్తనం నాటిన నుంచి మొక్క ఎదుగుదల లేక, తక్కువ దిగిబడి రావడంతో నష్ట పోయామని వారు తెలుసుకున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని, దుకాణదారు డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

కొప్పుకొండలో విషాదం

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లా వినుకొండ మండలం కొప్పు కొండ గ్రామానికి చెందిన బైలడుగు అంజయ్య(50) సోమవారం మధ్యాహ్నం మేత కోసం పశువులను తోలు కొని కొప్పుకొండ చెరువు సమీపానికి వెళ్లాడు. పశువులు చెరువులోకి దిగడంతో వాటిని తోలెందుకు చెరువులోకి దిగిన అంజయ్య ప్రమాదవశాస్తు మృతి చెందాడు. గ్రామస్తులు సోమవారం సాయంత్రం నుండి చెరువులో గాలింపు చర్యలు చేపట్టడంతో మంగళవారం మధ్యాహ్నం మృతదేహం లభించింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మహిళా పోలీస్ ద్వారా విషయం తెలుసుకున్న వినుకొండ రూరల్ ఎస్సై మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమాస్టర్ నిమిత్తం తరలించారు.

సీపీఐ సభ్యుడు కందిమళ్ల రంగయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వేలూరు గ్రామంలో సీపీఐ సభ్యులు కందిమళ్ళ రంగయ్య మంగళవారం ఉదయం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన గ్రామ పార్టీ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు సోదరుడు. విషయం తెలుసుకున్న వేలూరు గ్రామ, నియోజకవర్గ నాయకులు రంగయ్య స్వగృహం వద్ద వారి భౌతికకాయాన్ని సందర్శించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైర రామసుబ్బాయమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కరణం కోటేశ్వరరావు ఎర్ర కండువాను కప్పి జోహార్లు అర్పించారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెల్లటూరి పెద్దబ్బాయి, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, తాళ్లూరి బాబురావు, గ్రామ పార్టీ కార్యదర్శి కందిమళ్ళ వెంకటేశ్వర్లు, యంపరాల సత్యనారాయణ, పంజా పాలు, పావులూరి వెంకటేశ్వర్లు, బొంత యోహాను, బొంత పెద్ద రమణయ్య, సురభి రాజు, తంగిరాల జీవరత్నం, బొంత శేషయ్య, బొంత మోహన్‌రావు, బొంత నాగేశ్వరరావు, బొంతా భగత్ సింగ్ తదితరులు ఉన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే లాభదాయకం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : రైతులు తెగుళ్ల, కీటకాల నివారణ కొరకు అధికారులు సూచించిన యాజమాన్య పద్ధతి పాటిస్తే వ్యవసాయ రంగం లాభదాయకంగా ఉంటుందని పలువురు శాస్త్రవేత్తలు సూచించారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని మేళ్లవాగు గ్రామంలో 'మిరప రైతులకు సస్యరక్షణ చర్యలు'పై రైతులకు అవగాహన, శిక్షణ నిర్వహించారు. వినుకొండ ఉద్యాన శాఖ అధికారి, గ్రామ పెద్దలు ఎం.అంజయ్య, బాదం కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ మాచర్ల ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
O.S.223/2015

బిట్వీన్ :
పల్లె రామకృష్ణారెడ్డి - వాది.
వర్సెస్
కాళంగి నాగార్జునరావు వగైరా - ప్రతివాదులు.
టు,
D2 : కాళంగి మహాలక్ష్మి భర్త నాగార్జునరావు.
D3 : కాళంగి నాగ మల్లిక తండ్రి నాగార్జున రావు.
D4 : కాళంగి బాలచందర్ తండ్రి నాగార్జున రావు.
D5 : కాళంగి జగపతిబాబు తండ్రి నాగార్జునరావు,
అందరూ హౌస్ నెం.8-23-1/15, సీతారాం నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

పై దావా నందు ప్రతివాదులైన మీరు హాజరగుటకు వాయిదా డి.1-2-2023న ఉన్నది. కావున డి.1-2-2023న మీరు స్వయంగాను లేదా అడ్వకేట్ ద్వారా గాని ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయని ఎడల మీ పరోక్షమందు పై దావా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 1-2-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణ రెడ్డి
వారి తరపు న్యాయవాది
మాచర్ల -522426.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
ఇ.పి. 44/2021 IN O.S. 120/2017

బిట్వీన్ :
కూరాకుల శ్రీనివాసరావు - డి.హెచ్.ఆర్.
వర్సెస్,
కోరెబోయిన వెంకట్రావమ్మ వగైరా - J.D.Rs
J.Dr.No-3: కోరె బోయిన మల్లికార్జునరావు తండ్రి పెద్ద సైదులు, D.NO : 3-337, మైనర్ అయినందున/గార్డియన్ కోరెబోయిన వెంకట్రావమ్మ భర్త పెద్ద సైదులు. R/o. జమ్మలమడక, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా (పూర్వం గుంటూరు జిల్లా).
J.Dr.No-4: కోరె బోయిన త్రివేణి D/o. సైదులు. D.No-3-337 మైనర్ అయినందున తల్లి/గార్డియన్, కోరెబోయిన వెంకట్రావమ్మ భర్త పెద్ద సైదులు, R/o. జమ్మలమడక, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా (పూర్వం గుంటూరు జిల్లా).
J.Dr.No-3: మరియు 4 అయినా మీరు పై ఇ.పి నందు or 21, R 66. C.P.C నోటీసుకు గాను డి.25-1-2023న ఉదయం 10:30 ని.కు స్వయం గాను లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలియజేయనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా : 25-1-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణ రెడ్డి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
మాచర్ల- 522426.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
O.S. 124/2015

బిట్వీన్ :
షేక్ అలిమాబీ - వాది.
వర్సెస్
షేక్ జాన్ బీ వగైరా -ప్రతివాదులు.
R 14 : షేక్ బట్టువారిపల్లి జాన్ బి భర్త మస్తాన్, 11-1-126, 26వ వార్డు, పాత కోర్టు బిల్డింగు రోడ్డు, మాచర్ల, పలనాడు జిల్లా, పూర్వం గుంటూరు జిల్లా.
R 15 : షేక్ మీరాబి, భర్త బాబు, కృష్ణ బాబు కాలనీ, సుజాత కాలనీ, 1వ లైను, 9వ క్రాస్ రోడ్డు, గుంటూరు, గుంటూరు జిల్లా.
R 16 : షేక్ బీబి సార D/o. మస్తాన్, పాత కోర్టు బిల్డింగ్ రోడ్డు, మాచర్ల, పల్నాడు జిల్లా, పూర్వం గుంటూరు జిల్లా.
R 17 : షేక్ అబ్దుల్ జలీల్ తండ్రి మస్తాన్, పాత కోర్టు బిల్డింగ్ బజార్, మాచర్ల, పల్నాడు జిల్లా, పూర్వం గుంటూరు జిల్లా.
పై దావా నందు దాఖలు కాబడిన ఐ.ఎ.683/21 నందు మీరు రెస్పాండెంట్ నెం.14 To 17 అయినందున డి.20-1-2023న ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగాను లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై పై ఐ.ఎ. కు గాను మీ ఆక్షేపణలు తెలియజేయని ఎడల, పై ఐ.ఎ మీ పరోక్షమందు తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
వాయిదా : 20-1-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణ రెడ్డి
వాది తరపు న్యాయవాది
మాచర్ల.